REGD. NO. M. 3152 ప్రతి 3 అణాలు ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 32
★
10—8—51
శుక్రవారం

సంస్థాపకులు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. * నెల్లూరు * సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# రంగాగారి ప్రజాపార్టీలో అభిప్రాయభేదాలు?

## కొండదిగివచ్చిన కృపలానీతో చేతులు కలపాలని కొందరివాదన?

ప్రజాపార్టీ కౌన్సిలు ఆగష్టు 18 న జేరవ సమావేశము కాబోతున్నది. రాజకీయాలలో పోవడమున్న ప్రతివారికి వెంటనే స్ఫురించే సంశయము ఏ ప్రజాపార్టీ అని. అంటే ఆంధ్ర దేశమునకు సంబంధించినంతవరకు రంగాగారి ప్రజాపార్టీ, ప్రకాశంగారి ప్రజాపార్టీ అని రెండుగా చీలిపోయింది. అందుచేతనే యీ సంశయం కలగడానికి అవకాశము.

ఈ రెండింటికిగల భేదము ఆంధ్రప్రజాపార్టీ, ప్రజాపార్టీ (ఆంధ్ర) మాత్రమేనన్నాడు ఒక మిత్రుడు. ఏమైనా రేపు సమావేశం కాబోయే పార్టీని పరిభాషలో చెప్పాలంటే — రంగాగారి ప్రజాపార్టీయే.

ముఖ్యమయినవిషయం రేపటిచర్చలో తేల వలసినది కృపలానీ — ప్రకాశంగార్ల ప్రజాపార్టీతో సంబంధం. పూర్వం కిసాన్ విషయంలో జాయింటు... [illegible]

వాతావరణంలో మార్పేమిటంటే రంగాగారి నాయకత్వాన ఒక కొత్తపార్టీకి ... జరిగింది. ఏమైనాసరే ... భారత ప్రజాపార్టీ (ఆంధ్రశాఖ) నిర్మాణ కార్యక్రమాలలో నిమగ్నులైవున్నారు ప్రకాశంగారు. రంగాగారు తనతో రావడం, రాకపోవడంతో ఏమీ సంబంధం లేదంటున్నారు. ఈ వాతావరణంలో సమావేశం కాబోతున్నది యీ కౌన్సిలు.

కృపలానీ ప్రజాపార్టీ ఢిల్లీలో సమావేశమై రంగాగారు అభ్యంతరం చూపుతున్న రెండు విషయాల్లోనూ కనుపైబరి మార్చుకున్నారు. అవి రాష్ట్రీయసంఘాల స్వతంత్ర ప్రతిపత్తి; రెండోది కంట్రోళ్ళు రద్దువిషయము. ప్రత్యేకంగా రంగాగారిని యీ తీర్మానాలు తృప్తిపరచలేక పోవచ్చును! కాని యీ విషయాల్లో అసంతృప్తిగల కొందరిమాత్రం తృప్తిపరచవచ్చునేమో! కాన అఖిలభారత పరువైనా రాష్ట్రాంతం తప్పదా?

కాని మొత్తంమీద రంగాగారి పలుకుబడి పాటించబోయే ఆంధ్ర ప్రజాపార్టీ కౌన్సిలు యీ మార్పు తృప్తికలిగించదన్నమాటే. కనుక ఇక జరగబోయేదేమంటే రంగాగారి కొత్త అఖిలభారత సంస్థలో చేతులుకలపడం, ఇది కృపలానీ గారిప్రజాపార్టీతో ఏర్పరచుకోదలచుకున్న వరకులలో కూడిన అభిప్రాయమును తీర్మానాన్ని రద్దుచేసుకోవడం.

### మంత్రివర్గ విస్తరణ విరమించినట్లే!

పట్టాభిరామా దురదృష్టమేమోగాని, చేయాలనుకున్న మంత్రివర్గ విస్తరణ విరమించబడింది.

తమిళనాడులో సుబ్బరాయన్‌ను మంత్రిగా తీసుకోవడానికి ఒత్తిడి ఎక్కువైనందున్న అది రుచించని సర్దార్ అసలు మంత్రివర్గ విస్తరణకే 'హాన్యాంగ్రె' తెలాడు.

అసలు పట్టాభిరామా అధ్యక్షత్వాన్ని తొలుసుగా గలవరిజిల్లావారు వ్యతిరేకించారట.

ఒక్కటే ఆలోచించవలసిన సంగతి. ఆంధ్ర ప్రజాపార్టీ కౌన్సిలులో పుంటాలనుకున్న ప్రకాశం వర్గీయులు యీవిషయంలో ఏమైనా అభిలంబించగలరు? ఈ సమావేశానికి రాకపోయిందుకే అవకాశాలున్నాయి. కాక, ఇచ్చి తీర్మానమును ఎదిరించి, నైరాశ్యంతో ఉన్నట్టు ప్రకటించి వెళ్ళి పోతారా? అందువల్ల యీ ప్రజాపార్టీకి ఒక వ్యతిరేక వాతావరణం సృష్టించుటకు అవకాశం అగుతుంది. కాని ప్రకాశంగారు, ఆయన అనుచరులకే ఆంధ్ర ప్రజాపార్టీనుండి చీలిపోయారనే వారివాదనకు ఆంధ్ర ప్రజాపార్టీ విజయం కద్దుయిందనే వాదమునే ప్రకాశంవర్గీయులు పునరుద్ఘాటన చేస్తారు.

ఇంతకూ చేతులుకలుపుతూ చేసేదేనూ రాయం కావడిపోతే, ఎవరికీ ఆశ్చర్యమే వుండదు.

చివరకు ఏమైనాలో యీపార్టీ బయటపడకుండా ఢిల్లీలోగాని తేలదు. అంత వరకూ మనం రంగాగారిపార్టీ అనేపేరుతోనే వ్యవహరించుకోవాలి.

ఇప్పటికి తెలుస్తున్న దానివరకు ఉత్తర భారతంలోగల, భేదీక్ సంఘాలన్నిటితోపాటు పంజాబ్‌లోవుండే అగ్రికల్చరిస్టుపార్టీ కూడా యీ పార్టీలో చేరుతుంది. ప్రజాపార్టీతో విభిన్నత ఏర్పడినతర్వాత ఈ అభిప్రాయం రంగాగారికి కలిగిందనుకోవడం తప్పు. ఎందుకంటే కృపలానీతో ప్రజాపార్టీసూత్రం చర్చలు చేసి, తన అభిప్రాయభేదములుగూర్చి మాట్లాడినతర్వాత ఢిల్లీలో యీ వివిధసంస్థలు సమావేశమై అఖిలభారత పార్టీ నిర్మాణంగూర్చి చర్చించుకున్నారట.

అయితే ఆంధ్రదేశములోమాత్రం రంగాగారి వర్గంగా వ్యవహరించబడుతున్న దేశేశ... పార్లమెంటుకూ జేరే ఆంధ్ర రైతుపార్టీ అనే పేరుతో ఒక పార్టీ నిర్మించుకొని, ఎన్నికలలో పోటీచేయడానికి నిర్ణయించుకొనబోతున్నారు. కనుక ఆంధ్రలోనే రంగాగారి బలగమునకు చీలిక తప్పనట్టేవుంది.

## కాకాజెక కంచుకోట పశ్చిమకృష్ణా?

### వ్యతిరేకవర్గాలెన్నికలసినా వారిగెలుపు ఖాయమట

[మా విజయవాడ విలేకరి]

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికలను పరిశీలిస్తే ఆంధ్రదేశమంతటా ఏ భేద్యాలు లేకుండా ఎన్నికలు జరిగిపోతున్నాయి.

అంటే అసలు యితర జిల్లాలలో పోటీ లేదని కాదు. నూటికి 75 పాళ్ళు సుమారుపోటీ లేకుండానే జరిగిపోయాయి.

ఒక పశ్చిమ కృష్ణాజిల్లాయే మినహాయింపు అయింది. మంచికైనా, చెడ్డకైనా యీ పోటీకి శక్తి లేదు అధికారంలోనున్న నాయకులకు మంచిదే. ఒకసారితో తేలిపోతుంది. సమాధానపడి ప్రజాజీవనం చేసే పరిస్థితి; సమాధానము పలుహీనముగా ఎంచుకుంటారు. అందుకే ఏటికి ఎదురీతకు నిర్ణయించుకున్నారు. విజయవంతముగా బయటపడడంలోకూడా ఏ సంశయంలేదు. అందుకే కాకాని గూపు చాలా ధైర్యంగా వున్నారు.

మొత్తం 81 స్థానాలకు 200 నామినేషన్లు పడివుంటాయి. అందులో పక్కాగా పోతాయి

—8వ 12 వ పేజీలో

## మద్రాస్ అసెంబ్లీలో మరొక ప్రతిపక్షం

—o—

మద్రాసు అసెంబ్లీలో ప్రకాశంగారి నాయకత్వాన ఒక ప్రతిపక్షము 20 తేదినుంచి జరగబోయే శాసనసభా సమావేశములనాటికి ఏర్పడే అవకాశమున్నదని, ఇందుకు ప్రయత్నములు జరుగుచున్నవని విశ్వసనీయంగా తెలుస్తోంది.

సంవత్సరన్నర క్రిందట అసెంబ్లీలో కాంగ్రెసులోనున్న కొందరు వేరే ఒక ప్రతిదేశం స్థాపనను అసెంబ్లీలో ఏర్పరుచుటకు ప్రకాశంగారు ప్రోత్సహించిన విషయము, ఏవిధంగా ఏర్పరిచినది "జమీన్ రైతు" పాఠకులకు తెల్పినదే.

కేవలం 20 మంది సభ్యులున్నంతే ప్రతిపక్షము ప్రతిపత్తిని స్వీకరించుట సాధ్యమగును.

అందుచేత రాబోయే ఎన్నికలకు ప్రాతిపదికగా యీ ప్రయత్నాలు, సంప్రదింపులు సాగుతున్నాయట.

ఈ ప్రతిపక్షంలో ఆంధ్రదేశంనుండి 15 గురు కర్ణాటకులు 23 గురు, మళయాళీలు 6 గురు వుండగలరని లెక్కవేయబడుతోంది. గౌతు లచ్చన్న, మూర్తి, నాదేటి సుబ్బరాజు, రెడ్డి, లింగరాజు, రామచంద్రరాజు, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, పురుషోత్తం, కరిరప్ప, శ్రీమతి రంగారయ్య, నాగప్ప మొదలయినవారుంటారట.

ఎచ్చట??? తిప్పరాజువారి సత్రంఎదుట!!

మీ అభిమాన 'జయా కాఫీ'



* నూతన భవనమున
* నూతన యంత్రసహాయంతో
* నూతన అభిరుచులతో

ప్రతి ఒక్కరికి అందుబాటైన ధరలతో వెలువడుచున్నది.

మెల్లరు పోత్సహించ ప్రార్థన.

జయా కాఫీవర్క్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.

# ఎన్నికలలో అన్ని కుల, మత, వర్గాలకు ప్రాతినిధ్యం

## నెల్లూరుజిల్లాలో కల్పించుటకు నాయకులు ప్రయత్నిస్తున్నారట

ఎన్నికల తవతిలో ఆరంభం నిర్ణాయైంది. కమ్యూనిస్ట్ పార్టీ పరిశీలనకూడా జరిగి పోయింది. అందువల్ల యికనుంచి యీ సన్నాహం అధికంగానే వుంటుంది.

••• ••• •••

సోషలిస్టులు యావద్భారత దేశంపై పోటీకి పెట్టదలచుకున్న రెండువేలమంది అభ్యర్థులలో రెండువందలయా సైయుండిరని అప్పుడే నిర్ణయించారట. అయితే ఎలక్షన్ వచ్చేనాటికి సోషలిస్టులకే వాంఛిస్తున్నారని గానింపారనుకోవచ్చు. రైల్వే కార్మికుల, పోస్టుమెన్ సమ్మెలు ఎన్నికల లోపుగా సాగితే ఆరి కార్మికుల అభిమానాన్ని సంపాదించుటకు అవకాశముంటుందని కొందరి భావా. కానుకాదు, పరిభర్త్యము, కార్మికుల నాయకుల మధ్య సామరస్యం కుదిరి సమ్మె ప్రయత్నం విరమింపబడితే అది ఎన్నికలలో పార్టీకి పెద్ద దెబ్బగా పరిణమించగలదని కొందరి అభిప్రాయం. సమ్మెలు సాగినా సాగకపోయినా, ఏవోకొన్ని పరిమిత కట్టడాలను మించి పార్టీ బయటకెవ్వరు కొచ్చింది? అన్ని రాష్ట్రాలలో సంగతి అటుంచి, ఆంధ్ర దేశంలో అది మరీ బలహీనంగావుంది. అసలు ఆ పార్టీ కార్యకర్తలు ప్రజలకు నాయకత్వం వహించగల నాయకగాని పోవడమే గాక, ఎలాటి పూర్వ రాజకీయ చరిత్ర లేనివారైనందువల్ల (అన్నపూర్ణయ్యగారిలాంటివారు ఏ ఒకరిద్దరో తప్ప) అసలు ఆ పార్టీ పురిటిలోనే వున్నదని చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో ఆ పార్టీ పోటీ అంత లెక్కలోనికి తీసుకోతగింది కాకేమా! కాకపోతే, స్థానిక రాజకీయాలనుబట్టి, పోటీ చేసే వ్యక్తిగత అభ్యర్థికి చివర క్షణంలో సోషలిస్టు ముద్రలు తగిలించవచ్చు. ఒక వేళ సోషలిస్టులంటూ ఎక్కడైనా గెల్చినా అది అభ్యర్థి పలుకుబడిపైన ఆధారపడి వుంటుందిగాని, పార్టీ బలంపై కాదనేది మనం గమనించగలం.

మావిగూడా కాంగ్రెస్ ఆశయాలే అంటున్న కృపలానీ పార్టీతో సహకరించగలం గాని, కాంగ్రెస్‌తో ఎక్కడా కలిసేదిలేదు అంటాడు ఆ లోకమెహతా. కాని సోషలిస్టుల ఐహ కారంవల్ల కాంగ్రెస్ వ్యతిరేక బలం పుట్టిపడుతుందని కాంగ్రెస్ అభ్యర్థులెవ్వరూ ఆశించరనుకుంటాం.

••• ••• •••

కమ్యూనిస్టుపార్టీ దాని గోతిసలకే తిరిక్కొన్నది. పత్రికాలిక ప్రకటించింది. ఎలక్షన్ కమిటీ ఏర్పడి, సభ్యులు రాష్ట్ర రాష్ట్రమా పర్యటన చేసి ముఖ్యులతో మంతనాలు సాగిస్తున్నారు మధ్యకాలంలో అజ్ఞాతంలో (అండర్ గ్రౌండు కాదండోయ్ — పార్టీకి దూరంగా అని భావం) వుండిన పార్టీ సభ్యులంతా తిరిగి రంగంలోకి తిన్నతిన్నగా ప్రవేశిస్తున్నారు. కొంత సభల పేరుతో కూడిలబుక్కుంటున్నారు. ఆంధ్రదేశంలో యిప్పటికే వున్న వారి పేపర్లు గాకుండా, మధ్యలో భయపడి పూరుకుండినా మరికొన్ని పత్రికలు కూడా వారి ప్రచారాన్ని ప్రారంభించాయి. నెల్లూరు జిల్లాలో వారిపట్ల సానుభూతిని ప్రకటిస్తుండిన "నెల్లూరు న్యూస్" పత్రికే గాకుండా ఎందులోగాని పిడికెను బూడిద పడనివ్వని పి. సి. రెడ్డిగారి "నవశక్తి" కూడా తకాలకు పువ్వుకొన్నది.

ఏమైనా రాష్ట్ర మొత్తంగా ఆంధ్రదేశానికి పరిచితులైన వీరికి, గత ఎన్నికలలో వచ్చిన వాటిలో సాతిక ఓట్లుకూడా రావనేది స్పష్టమైన విషయమేంగదా!

••• ••• •••

ప్రజాపార్టీ నిర్మాణంతో ఆంధ్రదేశంలో కొంత బలహీనపడగలదనుకొన్న కాంగ్రెస్, రంగా ప్రకాశంగార్ల నిష్క్రమణతో, మునుపటి కంటే బలవత్తరమై పోయింది. ఎవరెంత దుష్ప్రచారం చేసినా, ఎవరెన్ని రావణార్థాలు పెట్టినా కాంగ్రెస్‌ను దెబ్బతీయలేదనేది తేలిపోయింది.

కాని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం గాని, జిల్లా కాంగ్రెసు సంఘాలు గాని ఇంకా ఎన్నికల కదలికలలో పడలేదు. సరిగదా, ప్రతి జిల్లాలో మిగిలిన మంత్రివర్గంలోని అంతరంగిక విభేదాలనుసహ యింపచేయుటకు ప్రయత్నం కూడా జరుగదంలేదు. అప్పటి, ఎంతవ్యతిగాలుగని, కాంగ్రెసులోని అన్ని వర్గాలంటిరిపట్లుకులు విశ్వాసంతో నిజాయితీగా పనిచేయగలిగితే తప్ప ప్రజాభిమానం లేదుఆంధ్ర నాయకులు దీనికెంతో పూనుకొని, ఎన్నికలకు ఆహుత్త పడుదురుగాక!

••• ••• •••

### ఎలక్షన్ సన్నాహాలు

★

—వచ్చేవారం—

★ గోపాలరెడ్డిగారి నియోజకవర్గం ?

★ కోవూరు అభ్యర్థిఎవరు ?

★ కందుకూరు, కనిగిరి, దర్శి అభ్యర్థులు ? ... ఇంకా ... ఇంకా

### స్థానిక సన్నాహం

ఇదివరలో మేము సూచించినట్లు, అభ్యర్థుల నిర్ణయం విషయంలో జిల్లానాయకులు కలిసి సంప్రదించి ఒక అభిప్రాయానికి వచ్చినట్లులేదు. మొన్న గోపాలరెడ్డిగారు వచ్చినప్పుడుగూడా యీ ప్రస్తావనలేదు. కాకుంటే వ్యక్తులువారు కలుసుకోవడం, చెయడం జరిగిందేమో!

జిల్లాలోని 11 సాధారణ స్థానాలు అన్ని ముఖ్య కుల, మత, వర్గాలకు ప్రాతినిధ్యం వహించేలాగ నిర్ణయించాలని గోపాలరెడ్డిగారు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. అంటే రెడ్డి, కమ్మ, స్త్రీ, ముస్లిం.... యీ విధంగా అన్నమాట. దీని సాధ్యాసాధ్యాలు తర్వాత విచారిద్దాము.

• • •

వెంకటగిరి స్థానానికి, పి.సి.సి. ఎన్నికలలో రంగాగారికి ఓటు లేకాదనుకున్నా, వెంకట స్వామిరెడ్డి జిల్లా నాయకుల దృష్టిలోవున్నట్లు విశ్వసనీయమైన వ్యక్తిద్వారా వినుచుంటున్నాం. ఈ నియోజకవర్గం అన్నిటికంటె గాడం. ఇందులో మొదటినుంచీ కాలాకాలూడా లేదువుంది. అదీగాక జమీన్ రైతు వుద్యమము, జమీన్ దారీపద్ధతుల ప్రత్యేకంగాకల ప్రదేశం యిది. అందులో 1930కి ముందునుండి జమీన్ దారీ వ్యతిరేకవుద్యమ పోరాటంలోని, ఎంతో మంది రైతులు ఎన్నో త్యాగాలుచేసిన చారిత్రకల స్థలంలోది. అందువల్ల స్థానిక రైతునాయకుల నందరనుచేర్చి, వారితోచర్చించి, అభ్యర్థిని నిర్ణయించడంపలబుగావుంటుందని మాఅభిప్రాయం.

కళ్యాణరావుగారు ప్రజాపార్టీ అభ్యర్థిగా పోటీచేస్తారని కొందరంటారుగాని, ఆయనంత తొందరపడతారా?

••• ••• •••

గూడూరు స్థానానికి శ్రీనివాసులురెడ్డి గారి అభ్యర్థిత్వానికి తిరుగులేదట. శ్రీనివాసులురెడ్డి

— కొరత 9 వ పేజీలో

### శ్రీమతి ఆచంట రుక్మిణమ్మగారి అస్తమయం



సుప్రసిద్ధ కాంగ్రెసు సేవకురాలు, మాజీ మద్రాసుఆరోగ్యమంత్రిణి, ప్రఖ్యాత డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారి సతీమణి శ్రీమతి రుక్మిణమ్మగారు తన 60 వ ఏట, 6 తేదీ మద్రాసులో అస్తమించిరి.

రుక్మిణమ్మగారు 1929 నుండి కాంగ్రెసులోవుంటూ, మూడుసార్లు జైలుశిక్ష అనుభవించారు. తమిళనాడు కాంగ్రెసు వుపాధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యురాలుగా చాలాకాలం పనిచేశారు. 1936 లో అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సభ్యురాలుగా కూడ వుండిరి.

1935 లో కాంగ్రెసు తరఫున మద్రాసు కార్పొరేషన్, 1937 లో 1946 లలో అసెంబ్లీకి ఎన్నుకోబడిరి. 1946 ప్రకాశం మంత్రివర్గంలో ఆరోగ్యశాఖను నిర్వహించి, అయుర్వేదానికి కొంతప్రోత్సాహమిచ్చింది.

ఇవేగాకుండా, చెంగల్పట్టు జిల్లాబోర్డు, మద్రాసు కార్పొరేషన్, మద్రాసు విశ్వవిద్యాలయ సెనెట్ మొదలగు అనేక వాటిలో సభ్యురాలుగా పనిచేశారు.

## అపూర్వమైన పాటకచ్చేరి

19-8-1951 ★ ఆదివారము

గూడూరు యస్. ఆర్. ఏ. టాకీస్‌లో

సినిమాగాయకుడు — మ్యూజికల్ డైరెక్టర్: ఘంటసాల వెంకటేశ్వరరావుగారి పాటకచ్చేరి.

రేట్లు: 10-0-0, 5-0-0, 3-0-0, 2-0-0.





పెండ్లిండ్లకు

మావద్ద వివిధ రకములైన వస్త్రములు సరసమైన ధరలలో వచ్చియున్నవి

★ ★ ★ ఒక్కతూరి దయచేయండి.

## పెండ్లికట్నం రు 70 లు

నెల్లూరు పంతేటి వాస్తవ్యులు, రంగు ... వ్యాపారస్తులగు శ్రీ వి. వి. సుబ్బయ్య గారి కుమార్తె సౌభాగ్యవతి ... గారికిని, కావలి వాస్తవ్యులు శ్రీ దుర్గం సుబ్బరాయశాస్త్రిగారి పుత్రుడు శ్రీ ... గారికిని 8-8-51 మధ్యాహ్నం ... జరిగిన వివాహ ... శ్రీ వి. వి. సుబ్బయ్య గారు రు 50 లు,

పుచ్చలపల్లి శ్రీ ... వెంకటసుబ్బారాయుడు గారి కుమారుడు శ్రీ జయరామయ్య, ... శ్రీ ... సుబ్బారాయుడు ... వెంకటసుబ్బారాయుడు ... 9-8-51 తేది ... జరిగిన వివాహ ... వెంకట సుబ్బారాయుడు, ... రు 10 లు ... 

—నెల్లూరు వెంకటాద్రినాయుడు, పత్రికాధికారి.

# జమీన్‌రైతు

10—8—1951 :: శుక్రవారము
శ్రీ ఖర, శ్రావణ శుద్ధ అష్టమి

## బెంగుళూరు తత్వమిదా?

"చెప్పే మాటలకు, చేసే పనులకు చాలా దూరం" అన్నారు అనుభవజ్ఞులు. సరిగ్గా యిదే స్థితిలోవుంది యీరాష్ట్రంలో కాంగ్రెస్ వ్యవహారం నేడు!

... కాంగ్రెస్ ... కాంగ్రెస్ ... కాంగ్రెస్ అభ్యర్థులుగ నిలబెట్టాలనీ, ... కాంగ్రెస్ పార్టీ ... కాంగ్రెస్ ... కాంగ్రెస్‌నుండి ... కాంగ్రెస్ ... నిర్ణయించింది. ... బెంగుళూరు నిర్ణయాలన్నీ ... కాంగ్రెస్ ... కాంగ్రెస్ ... కాంగ్రెస్ ... కాంగ్రెస్ అభ్యుదయ ... కాంగ్రెస్ ... కాంగ్రెస్‌తో ... కాంగ్రెస్‌ను ... కాంగ్రెస్ ...

## కృష్ణాతరంగాలు

* * * "రోహిణి" * * *

విజయవాడ ... రద్దుకు ... గారి ... 

\+ \+ \+

ఒక వారంలో తెనాలిలో 2500 ...

\+ \+ \+

... కాంగ్రెసు పంచాయతీ ... గ్రామాలు ... కాంగ్రెసు ...

\+ \+ \+

విజయవాడలో ...

ప్రభుత్వం ... విజయవాడ మ్యునిసిపల్ ... చేసింది. ... ప్రజాశక్తి ... కాంగ్రెసు ... ఎన్నికలలో.

## శ్రీ గోపాలరెడ్డిగారి సంచార కార్యక్రమం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి సంచార కార్యక్రమం అధికారయుతంగా దిగువ యిస్తున్నాము.

| | | |
|---|---|---|
| 12-8-51 | రాత్రి 7-20 | మద్రాసులో ప్యాసింజరులో బయలుదేరుట, |
| 13 తేది | తెల్ల 3-20 | ఒంగోలుచేరిక |
| | ఉ॥ 8 | కావలికి బయలుదేరుట, |
| | ,, 9 | కావలి |
| | సా॥ 5 | కావలిలో బయలు దేరుట, |
| | ,, 6-30 | కావూరు ... సభ, రాత్రి మకాం, |
| 14 | ఉ॥ 8 | కావూరునుండి బయలుదేరి ఉదయగిరి తాలూకా పర్యటనకుపోవుట |
| 15 | | నెల్లూరులో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమములలో పాల్గొనుట |
| 16 ,, | ఉ॥ 8 | బయలుదేరి ఉదయగిరి సంచారం |
| 17 | రా॥ 8 | నెల్లూరుచేరుట |
| 18 ,, | మధ్యాహ్నంనుండి బయలుదేరి కారులో మద్రాసు పోవుట. | |

12 వ పేజీ 3 వ కాలం

ఉదయగిరితాలూకా (2 స్థా)

... వెంకటసుబ్బయ్య ... రెడ్డి.

... వెంకటరెడ్డి, ... కోదండరామయ్య.

## బాలరాజు మహర్షి స్వర్గస్థులైనారు

మహర్షిగారు ... నెల్లూరు ... కీర్తి ... 

## మూలికలు - వాటిగుణములు పరిణామవశాల

"..." ... 15 ...

## ఉన్మాదము

"..." ... 9 ... 

## కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 116/1950 సం.

(2) కావలి వెంకటసుబ్బమ్మ ... —వాది,
... వెంకటసుబ్బయ్య—... —ప్రతివాది

ప్రతివాదికి:- ... 20-8-51 తేదికి ... 10 గంటలకు ... తెలుపుకోవలెను.

—వి. వి. సుబ్బయ్యగారు, అడ్వొకేటు.

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 2 of 51 O. S. 56 of 50

... —వాది.
... రెడ్డి —ప్రతివాది.

... 20-8-51 ... నెల్లూరు ... 

— ... లక్ష్మణశాస్త్రి, అడ్వొకేటు.


## యోగ రత్నాకరము

... ద్వితీయసంపుటము రు 13/- ...

డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
... నెల్లూరు.



స్థాపితము 1920

## కుష్ఠు - బొల్లి

మున్నగువాటికి చికిత్సానిపుణులు

రెడ్డి & కో., (రిజిష్టర్డు)

గోపాలపురం—... (గోదావరిజిల్లా)



ఆధునిక పద్ధతులతో తయారు చేసిన అన్ని రకముల వస్త్రములు - గ్యారంటీ చాయలతో ధర సరసముగా విక్రయించబడును.

వెంకటగిరి హాలు
... రోడ్డు – నెల్లూరు

ప్రొప్రైటర్.
కసరు వెంకటసుబ్బయ్య,



!! CONFIDENCE—INTEGRITY !!




★

MARCH IN UNISON FOR SAFE DEAL

JAVANMULL'S

The Quality house for Chemical Diamonds & Jewelry

NELLORE

MY EXPERIENCE OF 20 YEARS IS YOUR GUARANTEE

# ★★ తాటాకు చప్పుళ్లుచేసి, కుండేళ్లను బెదిరించి, కాశ్మీర్‌ను కాజేయాలని చూస్తున్నారు పాక్ నాయకులు

## లోకాభిరామాయణం

చుండి జగన్నాథం

★ అమెరికా రక్షణవ్యయం మరీ పెరుగుతుంది!

★ ఇరాన్ ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా?

★ కాశ్మీర్ విషయంలో లియాఖత్ కొత్త ఎత్తు

[illegible]

## [illegible] ఏకా

[illegible]

# కేసాంగ్ చర్చ ఫలప్రదాలవుతాయనే విశ్వాసం ఇరువురికీకూడా లేదు

[illegible]

# మంత్రులులేని ప్రభుత్వం!

[illegible]

### [illegible] కొలం కొరవ

[illegible]

# ఫ్రాంకో సమస్యపట్ల-బ్రిటన్ భీతి!

[illegible]

# ఎలక్షన్ సన్నాహాలు

(2-వ పేజీ తరువాయి)

గారి నియోజకవర్గం జిల్లాలోని ఒక నాయకుడు యీ నియోజకవర్గంలో తీవ్రంగా కృషి చేయ గలుగుతున్నాడట.

ఉత్సాహవంతుడైన యువకుడు ఎల్లవరెడ్డి చంద్రశేఖరయ్యగారికి కూడా టిక్కెట్టు రాదని తెలిసినా కాంగ్రెస్ టిక్కెట్టుకు దరఖాస్తు పెట్టింది మాత్రం ఖాయమట. టిక్కెట్టు రాకున్నా కాంగ్రెస్‌ను ఎదిరించడని అంటారు. కాని యువ ఉద్యోగులకు అంగీకారయుతంగా ఒక ఏర్పాటు జరుగుతుందేమో! శ్రీనివాసులురెడ్డి గారికి అసెంబ్లీస్థానం యిస్తే, చంద్రశేఖరరెడ్డికి జిల్లా బోర్డు వుపాధ్యక్షత ముట్టజెప్పవచ్చునని ఒక వార్త. విద్యార్థిగా గాఢపోయినా, వుత్సాహము, తెలుసుకోవాలనే ఆకాంక్ష, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంగల వ్యక్తి కాబట్టి చంద్రశేఖరరెడ్డి ఎప్పటికైనా రాణించగల అవకాశాలున్నాయి.

కోట, పెళ్లేటి గోపాలరెడ్డిగారు యీ స్థానానికి స్వతంత్రంగా పోటీచేయదలచినట్లు వినికిడి. బీదగాక సూళ్లూరుపేట నుండి ఒక అభ్యర్థి వుంటాడట. పొన్నలూరు వీరరాఘవరెడ్డి తప్పక కాంగ్రెస్ టిక్కెట్టుకు ప్రయత్నించగలడని అంటున్నారు.

పి. సి. రెడ్డిగారి పోటీ వుండకపోవుంటే పాపం! ఇన్నాళ్ల రామయ్యనాయుడుసహాయం పొందలేరేమో, కమ్యూనిస్టులసహాయం పొందుటకు 'నవశక్తిని' కొంచెం యించుమించు పార్టీ పత్రికగా మార్చుకోగారు. అధికారంకోసం ఆశయాలను కల్పించుకునే కృత్రిమ రాజకీయవాదులకూడా పోత్సాహమిచ్చేంత అమాయకులుగా వున్నారా ఓటర్లు అని అనుమానం! ఆ ప్రజాపార్టీమనిషిగా గుర్తింపబడినవారు, బలమైన అదృశ్యశక్తి పూర్తిగా తెరిపి ప్రజాస్వామ్యం నిలుపను సాహసించవలెను!

••• ••• •••

రాపూరుకు వాయిదాగాకుండా అందరికీ అంగీకారమయ్యే సంజీవప్పనాయుడుగారిని అభ్యర్థిగా నిర్ణయిస్తే చిక్కులేకుండా పోతుందని అభిప్రాయమట. జిల్లాలో యిద్దరు కమ్మవారికి అంగీకారమివ్వదలచుకున్నారని, అందులో ఒకటి కందుకూరుకు, మరొకటి రాపూరుకు అని అనుకున్నారని, దానివల్ల రాపూరుకు ఎవరు నిర్ణయింపబడ్డా కమ్మ అభ్యర్థిగా వుంటారని ఒక ఆధారంలేని వార్త. కమ్మ అభ్యర్థి అయితే సంజీవప్పనాయుడుగారు దీనికి పూనుకొని పక్షంలో ఈశ్వరయ్యనాయుడు, పున్నయ్యనాయుడు – వీరిలో ఎవరైనా వుంటారేమో.

గిద్దలూరు, శేషురెడ్డి బి. ఏ. గారు ఎన్నికలరంగంలో నిలువబడరు నిమ్ముఖుడట.

స్వతంత్రంగా పద్మనాయుడు, చిట్టిపల్లి సుందరయ్య వుండవచ్చు. జె. సి. కొండయ్య పోటీ ఎక్కడవుంటుందో తెలియదు! కానీ ఎన్నికల సన్నాహంలో లేదనిమాత్రం అంటారు.

••• ••• •••

ఏ అభ్యర్థి పోటీకి సిద్ధ ఆధారంలేని వార్త కూడా వినిపించలేదు. ఒక నెల్లూరు విషయం చూస్తే! జిల్లాఅంతటిమీద ఒక స్త్రీకి అవకాశం యివ్వదలచుకుంటే, అది యిచ్చేటట్లయితే బాగుంటుందని, అదికూడా చిరకాల కాంగ్రెస్ సేవకురాలు, త్యాగమూర్తియైన శ్రీమతి పొణకా కనకమ్మగారిని నిర్ణయిస్తే బాగుంటుందని పలుకుబడిగల ఒక జిల్లానాయకుడు అభిప్రాయం తెలియచ్చాడని అంటారు. ఆ బాలోచన్న నిర్వాహకుల దృష్టికి రెబరకు మరుగు ఎన్నిక రంగంలో ప్రకాశించరేమో! కాని ఆమె పోటీకి పెట్టుంటే మాత్రం ఈ నియోజకవర్గంలో ఎక్కువ వ్యతిరేకత లేకపోవచ్చు.

దక్షిణ పార్లమెంటు స్థానం లభ్యపడక పోతే, రామకృష్ణయ్యగారుకూడా యీ సీటుకే ప్రయత్నిస్తారట.

పోతే, వెంగన్నగారి పేరు యీ మధ్య వినబడింది. నిష్కళంకుడని పొగరాజనన్నట్లు, బాధ్యతగల ఏదో ఒక నాయకునికి ఈ అభిప్రాయమంటూ లేకుంటే, యీ విషయం పూర్తిమాత్రం ఎట్లా అందుతుంది? జిల్లాలో వైశ్యులకు ఒకసీటు యివ్వేపక్షంలో నెల్లూరులో నుండి వెంగన్నకు అవకాశమిస్తే బాగుంటుందని కొందరి ఆలోచనలో వున్న దశేది యదార్థమైన విషయం. సాధక బాధకాలు మరొకసారి చర్చించుకుందాం లెండి!

నెల్లూరు సీటుకు ఈపూరు బలరామరెడ్డి పోటీచేస్తాడని, ఆ వ్యక్తే కొందరు ప్రచారం కూడా మొదలుపెట్టారని చిరవార్త.

స్థలాభావం, మరికొన్ని తాలూకాల విషయం మరువారం.

—పరిశీలకుడు.

## రైతు పంచాంగం

### కాలస్థితి

1951 ఆగష్టు 3 తేది మొదలు సెప్టెంబర్ 1 తేదీ వరకు, శ్రావణమాసము, యీ మాసమున, శుక్లపక్షమున మంచివర్షములు కురియవచ్చును. కృష్ణపక్షమునకూడా వర్షయోగములు కలవు, ఒకసమయమున గాలితోకూడిన వర్షముకూడా నుండవచ్చును, వస్తుజాలములు సమృద్ధిగా కొరికినను విపరీత ధరలపెరుగుదలకు సూచనలుండవచ్చును. పాలకులకు ప్రజలకు, ప్రబల పీడలుయున్నను సుఖముభిక్షములు స్వల్పముగ కలుగవచ్చును.

### వర్షం

ఆగష్టు 11, 12, 13, 14, 15, 16, 17 తేదీలలో వర్షములుండవచ్చును.

### మఘకార్తె

ఆగష్టు 17-తేది పగలు 12 గంటలకు మఘకార్తె ప్రవేశం, శాలివృష్టి.

### తిథులు

11 శని నవమి రా 11.17 గం॥ వరకు
12 ఆది దశమి రా 8-57 గం॥ వరకు
13 సోమ ఏకాదశి సా 6-25 గం॥ వరకు
14 మంగళ ద్వాదశి ప 3-48 గం॥ వరకు
15 బుధ త్రయోదశి ప 1-11 గం॥ వరకు
16 గురు చతుర్దశి ప 10-43 గం॥ వరకు
17 శుక్ర ○ పూర్ణిమ ఉ 8-28 గం॥ వరకు

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి


నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే పెంటనేచేసి యివ్వబడును

ఎక్కువ పంటకు

★

భూమినుండి ఎక్కువ ఫలితములియాలంటే సరియైన భాస్వరపు ఎరువులు అవసరము. భాస్వరపు ఎరువులలో ఎముకలపొడి అతిసహజమైనది. ఇది కృత్రిమంగా తయారైన ఎరువుకాదు. భూమికిగాని - పైరుకుగాని చెరుపుచేయదు.

ఈ సంవత్సరపు పాసుబడి అదును దగ్గరకొస్తుంది. మీకు కావలసినంత ఎముకల పొడిని అదును దాటకముందే కొనండి.

ఎంతకావలసివున్నా తయారుగా వుంది.

వెల 224 పౌ. బస్తా 1-కి. రు 28-8-0.

(కొడవలూరులో మా ఫ్యాక్టరీవద్ద డెలివరీ)

పేట్సుటాక్సు ప్రత్యేకం.

నెల్లూరుదగ్గర రైతుసోదరుల సౌకర్యార్థము స్టోన్‌హౌస్‌పేటలో పెమతోలుగారి కొట్టులో మా అమ్మకపు బ్రాంచీని ఏర్పాటుచేశాము. మిల్లుదగ్గర ధరకే అక్కడకూడా దొరుకుతుంది.

ఆంధ్ర బోన్‌మీల్ ఫెర్టిలైజర్ కో.,

కొడవలూరు [R. S.] & P. O.

భిషగ్వర పండిత గండికోట దూర్వాస్త్రశాస్త్రి A.M.A.C. గారి

సుకుమార రసాయనం

C. D. L. 520.

మలబద్ధమును రూపుమాపి సుఖ విరేచనము చేయును.

వికారముండదు — పథ్యములేదు

అబాల వృద్ధులు – గర్భిణీస్త్రీలుకూడా వాడవచ్చును.

శాంపిల్‌ప్యాకెట్టు 1-కి 0-2-6. డజనుపెట్టె రు. 1-8-0

8 తులాల డబ్బీ 1-కి 1-4-0, డజను రు. 12-0-0.

అన్ని షాపులలోను దొరకును.

మార్తాండ ఆయుర్వేద ఫార్మశీ, రాజమండ్రి

నెల్లూరుజిల్లాకు ఏజంట్సు:—

మారుతీ జనరల్‌స్టోర్సు–ట్రంకురోడ్డు–నెల్లూరు

కొకర్ల కామాక్షయ్యగారి

పక్షవాతనివారణీడిపో

మా "ధన్వంతరీగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, రక్తపోటు, దద్దుర్లు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగ నయమగును. మా ఫోటో చూచి చూచి కొనండి. వ్యాధి వివరము తెలుపుడు - యింతటిమంచిదని ప్రపంచములో లేదు—

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదశేఖర" - "వైద్యరత్నాకర" "కవిరాజ్" కొకర్ల వెంకటప్పయ్య,

పక్షవాతచికిత్సాలయం (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222 కొకర్ల నెల్లూరు–వారిది

శాస్త్రీయమైన

భృంగామలక తైలం



*

కల్పాశ్రమము

నెల్లూరు

# బ్రిటన్ భయం

(మొదటి పేజీల కొరవ)

యాలను ఆక్రమించింది. రష్యన్ సైనికులతో పోరాడటంలో స్పానిష్ సైనికులకు మంచి తెలివుంది. ముఖ్యంగా పశ్చిమయూరప్ రక్షణ విషయంలో స్పానిష్ సైన్యాల శక్తి ఎంతైనావుంది. ఏమంటే ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామ సమయంలో క్రాన్సు, బ్రిటను సైన్యాలు పోరాడి కొంగ అలిసిపోయాయి. సైన్యాలేగాక, ప్రజలు, ప్రభుత్వాలుకూడా దస్సిపున్నాయి. కాని స్పానిష్ సైన్యాలుమాత్రం అట్లుగాక, పోరాటానికి సిద్ధంగావున్నాయి. రాగలయుద్ధంలో స్పానిష్ సైన్యాలు యూరప్ ను రష్యా నుండి రక్షించడంలో ప్రముఖపాత్రను నిర్వహించగలవు"

[illegible]

# కాకాణి విజయం?

(మొదటి పేజీ కొరవ)

[illegible]

కోవూరుతాలూకా (3 స్థా)

బుచ్చి, రేబాల: [illegible]

[illegible]

గూడూరుతాలూకా [2 స్థా]

[illegible]

రాపూరుతాలూకా (3 స్థా)

[illegible]

కందుకూరుతాలూకా (3 స్థా)

[illegible]

# జిల్లా కాంగ్రెస్ ఎన్నికలు

[ 8 వ పేజీ కొరవ ]

[illegible]





ఎన్నాళ్లనుంచో ఎదురు చూస్తూవున్న

మీ అభిమాన చిత్రము!

★ ★ ★

నేడే చూడండి!

నెల్లూరు … న్యూ టాకీస్

| | | | |
|---|---|---|---|
| తెనాలి | నేషనల్ | వైజాగ్ | పూర్ణా |
| గుంటూరు | న్యూసిటీ | విజయనగరం | పూర్ణా |
| గుంటూరు | ప్రభాకర్ | బళ్ళారి | ముబారక్ |
| బందరు | కృష్ణకిశోర్ | కర్నూల్ | చాంద్ |
| విజయవాడ | మారుతీ | చిత్తూరు | [illegible] |
| ఏలూరు | గోపాలకృష్ణ | అనంతపురం | రఘువీర |
| భీమవరం | వెల్కమ్ | హైద్రాబాద్ | సాగర్ |
| రాజమండ్రి | శ్రీరామా | సికిందాబాద్ | చిత్ర |
| కాకినాడ | మెజస్టిక్ | వరంగల్ | [illegible] |

త్వరలో

[illegible]

ఆంధ్ర—సీడెడ్—నైజాం

పూర్ణా రిలీజ్


Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170 Thipparajuvari St., Nellore.